# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

గురువారం | 10 | అక్టోబర్ | 2024 పేజీలు: 4


## ఉద్యానవన శాఖ అమలు చేస్తున్న పలు రాయితీలను వినియోగించుకోండి



### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రభాకర్ రావు

కే కోటపాడు,అక్టోబర్ 9 ( మనం న్యూస్): ఉద్యాన శాఖ ద్వారా అమలుచేస్తున్న పలు రాయతీలను వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని మర్రివలస గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం లో ఉద్యాన రైతులకు ..మిగతా 2లో

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

### రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### ఘోషా ఆసుపత్రిలో అన్న క్యాంటీన్ ప్రారంభం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, విజయనగరం, అక్టోబరు 09, మనం న్యూస్ : సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఘోషా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మంత్రి శ్రీనివాస్, ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు బుధవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, అవసరమైన చోట కొత్తగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఘోషాసుపత్రిలోని భవనాన్ని సుమారు రూ.35లక్షలతో ఆధునీకరించి అన్నక్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఘోషాసుపత్రిలో రోగుల సహాయకులకు, పనిచేసేవారికి ఈ క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి పెట్టకపోగా, నిర్వహణకు కూడా నిధులను విడుదల చేయలేదని అన్నారు. సోలార్ హీటర్ ప్లాంటును మూలకు చేర్చిందని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. ఘోషా ఆసుపత్రిని అభివృద్ధి చేయడంతోపాటు విస్తరించడానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎంఎల్ఏ అదితి గజపతిరాజు మాట్లాడుతూ, పట్టణంలో మూడవ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం పట్ల ..మిగతా 2లో



## పోలవరం పునరావాస ప్యాకేజీ పరిష్కారానికి కృషి

### చింతూరులో జమాల్ ఖాన్ సేవలను అభినందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

చింతూరు, మనం న్యూస్, అక్టోబర్ 9: చింతూరు వరద బాధితులకు సహాయం అందిస్తున్న జమాల్ ఖాన్ ట్రస్ట్ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశంసించారు. జమాల్ ఖాన్ ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొంటూ, నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాగే మానవ సేవలను కొనసాగించాలి అని ఆయన ఆకాంక్షించారు. మంత్రి సుభాష్, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మిరియాల శిరీషా దేవి విజయంలో విశేష కృషి చేసిన జమాల్ ఖాన్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా, మంత్రి సుభాష్ మాట్లాడుతూ, "జమాల్ ఖాన్ పేద ప్రజలకు అందిస్తున్న ఆపన్న హస్తం ఎనలేనిది. ఆయన తెలుగుదేశం పార్టీకి కీర్తిని పెంచే విధంగా ఇలాగే సేవలు చేయాలని నేను ఆశిస్తున్నాను. ఈ ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న ప్రధాన సమస్య పోలవరం పునరావాస ప్యాకేజీ. ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీలోనూ, ఇతర వేదికల్లోనూ ప్రస్తావించారని, త్వరలోనే దీన్ని పరిష్కరించేందుకు చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవితో కలిసి నేనూ నా వంతు కృషి చేస్తానని" తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ చల్లబోయిన శ్రీనివాస్, "జమాల్ ఖాన్ తన వైద్య వృత్తిలో సంపాదించిన సగం సంపాదనను పేదలకు పంచడం మన ప్రాంతానికి ..మిగతా 2లో

## నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు

### జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, అక్టోబరు 9: నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు అనకాపల్లి జిల్లా జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిత్యావరసర సరుకులు ధరల నియంత్రణ పై, సివిల్ సప్లయి, మార్కెటింగు, తూనికలు కొలతల శాఖల అధికారులు, హెూల్ సేల్ వ్యాపారులు, షాపింగుమాల్స్ ప్రతినిధులతో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు నిత్యావసరాల ధరలు నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చర్యలులో భాగంగా ఉల్లిపాయలు, టమోటా, వంటనూనె లను ప్రత్యేక కౌంటర్లద్వారా అమ్మకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కౌంటర్లలో సరుకులను సాధ్యమైనంత తక్కువ ధరలకు అందించాలని వ్యాపారులకు ..మిగతా 2లో



# నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**



తెలియజేసారు. కృత్రిమ కొరత సృష్టించకుండా అధికారుల కమిటీ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సరుకులు స్టాకు, అమ్మకాలపై రోజువారీ రిపోర్టు అందించాలని తూనికలు కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కౌంటర్లలో సరుకులు విక్రయాలు చేయుటకు హోల్ సేల్ మార్కెట్లో సమాచారం సేకరించి సరకులు ధరలు నిర్ణయించాలని మార్కెటింగు శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, యలమంచిలి మరియు మేజరు పంచాయతీలలో కౌంట్లరు ఏర్పాటుచేయాలన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వి.ఎల్.ఎన్. మూర్తి, జిల్లా మేనేరు సివిల్ సప్లయి పి. జయంతి, మార్కెటింగు, తూనికలు కొలతల శాఖల అధికారులు, హోల్ సేల్ వ్యాపారులు, షాపింగుమాల్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

# సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి...**



సంతోషాన్ని వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ ద్వారా అతితక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందజేస్తున్నామని, ఇది ఆసుపత్రికి వచ్చే రోగి సహాయకులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలోనే సంక్షేమ కార్యక్రమాలకు ఎన్‌టిఆర్ ఆద్యులని, ఆయన బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడుస్తున్నారని కొనియాడారు. అన్నక్యాంటీన్ల నిర్వహణకు ప్రతీఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. తమ మాతృమూర్తి, విజయనగరం మున్సిపాల్టీ తొలి ఛైర్‌పర్సన్ సునీలా గజపతిరాజు తరపున అన్నక్యాంటీన్ల నిర్వహణకు లక్ష రూపాయలను చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, జనసేన నాయకులు పాలవలస యశస్విని, టిడిపి నాయకులు కనకల మురళీమోహన్, అవనాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పాడ రెవెన్యూ పరిధిలో పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



తగరపువలస, అక్టోబర్ 9, మనం న్యూస్: చిప్పాడ రెవెన్యూ పరిధిలోని కంచేరు పాలెం, పెదనాగమయ్యపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి బి.శివ కోమలి తెలియచేసారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా గ్రామాల్లో జింక్, పొటాష్ లోపం ఎక్కువగా ఉన్నందున మూడు సీజన్లకు ఒకసారి ఎకరానికి 20 కేజీల జింకు, పొటాష్ వేయాలని రాగి పంట వేసిన రైతులకు వివరించారు. రాబోయే రబి సీజన్లో రైతులకు రాగి, నువ్వులు విత్తనాలు కావలసినవారు నమోదు చేసుకోవాలని తెలియచేసారు. సాంప్రదాయ పడవలను మోటారు బోట్లుగా మార్చుకొనుటకు 40 శాతం సబ్సిడీ ఇస్తున్నందున కొత్త బోటు రిజిస్ట్రేషన్లు చేయదలచుకున్న వారు ఈనెల 10వ తారీఖు లోపు నమోదు చేసుకోవాలని మత్స్యశాఖ సిబ్బంది తెలియచేసారు. ఈ కార్యక్రమం లో పశువైద్యాధికారి ప్రశాంతి, ఎంపీటీసీ చుక్కా శివాజీ, సరగడ ఈశ్వరరావు, దుర్గరావు, ఉప్పాడ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పునరావాస ప్యాకేజీ పరిష్కారానికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**




గర్వకారణం," అని కొనియాడారు. అలాగే, అసెంబ్లీ సెగ్మెంట్ విజయంలో జమాల్ ఖాన్ కీలక పాత్ర పోషించారని, ఆయన సేవలు మరెన్నో కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వరదల్లో ఇళ్లు కోల్పోయిన 30 కుటుంబాలకు గృహ నిర్మాణ సామగ్రిని జమాల్ ఖాన్ అందించారు. పంచాయతీకి చెత్త సేకరణ కోసం ట్రక్కును కూడా అందజేశారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ, "జగమంత కుటుంబం నాది, నాకు కులం లేదు, మతం లేదు, నాకు తెలిసింది ఒక్కటే మానవసేవ. జీవించినంతకాలం ఈ సేవలను కొనసాగిస్తాను," అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పిలిచిన వెంటనే మంత్రివర్యులు నా ఆహ్వానాన్ని అంగీకరించి చింతూరుకు విచ్చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికి జమాల్ ఖాన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

### మానవసేవకు నిలువెత్తు నిదర్శనం

జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న ఈ సేవా కార్యక్రమం, చింతూరు ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం మాత్రమే కాక, ప్రతి ఒక్కరికీ మానవ సేవే మాధవ సేవ అని నిరూపించిన వ్యక్తి వారి మార్గంలో యువత యువకులు నడవాలని , పలువురు పెద్దలు కొనియాడారు. కార్యక్రమంలో అశేషమైనటువంటి ప్రజానీకం విలీన మండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై జై జమాల్ ఖాన్ అంటూ నినాదాలు చేశారు అంటే ఒక శక్తి అని ఒక ప్రజా యూదుడని తెలుగుదేశానికి బలమైన నాయకుడు జమాల్ ఖాన్ అని ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధిలో భాగస్తులవటం ఆనందంగా ఉందని పలువురు ప్రసంగాలలో తెలియజేశారు

# ఉద్యానవన శాఖ అమలు చేస్తున్న పలు రాయితీలను వినియోగించుకోండి

**మొదటి పేజీ తరువాయి...**




సూచనలు సలహాలు అందించారు. అనంతరం సూదివలస గ్రామానికి వెళ్లి పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి చోడవరం వ్యవసాయ సహాయ సంచాలకులు వి రవీంద్రనాథ్ పాల్గొని ప్రభుత్వం చెపట్టిన వ్యవసాయ కార్యక్రమాలను వివరించారు, అలాగే పి ఎం కిసాన్ గురుంచి పలు సందేహాలను నివృత్తి చేసారు. కాయకూర పంటలకు రాయతి వర్తిస్తుందని అందరు వినియోగించుకోవాలని, మండలానికి 50 హెక్టర్ల వరకు పదకం అమలవుతుందన్నారు. మండల ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి కిరణ్మయి మాట్లాడుతూ మామిడిలో దిగుబడులు ఆశజనకంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలను అలాగే సూక్ష్మ పోషక లోపాలను నివారించుకోవాలని చెప్పారు.

ఈ కార్యక్రమం లో కొటాన సూరిదేముడు, పొంతనపల్లి రవినాయుడు, సూదివలస నుంచి ఉప సర్పంచ్ వర్రె కొండబాబు. వర్రె సన్యాసి నాయుడు, మొల్లి గంగునాయుడు. యాళ్ల సింహాచలం నాయుడు. మండల వ్యవసాయధికారి సోమ శేఖర్, ఉద్యాన అధికారి కిరణ్మయి వి హెచ్ ఏ సౌజన్య సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# గరే సదానంద ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

తగరపువలస, అక్టోబర్ 9, మనం న్యూస్: శ్రీశ్రీశ్రీ దూర్గాదేవి నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా బంగ్లామెట్ట వద్ద టీడీపీ యూత్ అధ్యక్షులు గరే సదానంద ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గత 4 సంవత్సరాల నుండి తగరపులస మెయిన్ రోడ్ బంగ్లా మెట్ట వద్ద దేవి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాది కూడా సదా యూత్ గరే సదానంద అధ్వర్యంలో దేవి నవరాత్రులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ మహా అన్న సంతర్పణ కార్యక్రమంలో సుమారు 4 వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాంలో స్థానిక నాయకులు గరె చంద్రమౌళీ, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, పిట్ట సూరిబాబు, బోగవరపు గోవింద్, గరె కృష్ణ, జగ్గుపిల్ల ప్రసాద్, వెంపడా శ్రీనివాస్, చోడి వినోద్, కొప్పల అశోక్, బెవర సాయి, తమ్మిన నాని తదితరులు పాల్గొని సేవలు అందించారు.



# రాజకీయ నాయకులకు చంద్రబాబే ఆదర్శం

### విశాఖ టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్



తగరపువలస, అక్టోబర్ 9, మనం న్యూస్: విజన్ 2047 సాధనకై యువకునిలా పరుగులు తీస్తూ పని చేస్తున్న చంద్రబాబు నాయుడు ని ఉన్నతమైన, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రతి రాజకీయ నాయకుడు ఆదర్శంగా తీసుకోవాల్సిందే అని విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ అన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అమిత్ షా నితిన్ గడ్కరీ, అశ్విని వైష్ణవ్, కుమారస్వామి, హర్దీప్ సింగ్, పియూష్ గోయల్ లను ఒక్కొక్కరితో వ్యక్తిగతంగా సమావేశమై రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను వివరించి వారి నుండి నిర్దిష్టమైన హామీలతో రావడం జరిగిందని అన్నారు. పోలవరం, విమానాశ్రయం, విశాఖ ఉక్కు పరిశ్రమ, రైల్వే జోన్, ప్రత్యేక కారిడార్లు, రోడ్లు – మౌలిక వసతులు, బుల్లెట్ ట్రైన్, నూతనంగా రైల్వే లైన్లు ఇలా పలు అంశాలపై మంత్రులందరి నుండి ఖచ్చితమైన హామీలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అలుపు, విశ్రాంతి లేకుండా అహర్నిశలు ప్రజలు,రాష్ట్రం అభివృద్ధి కోసం ఆయన పడే తపన, ఆరాటంచూస్తుంటే ప్రజలకు తమ జీవితాల్లో వెలుగులు నిండితాయని, ఆనందం వెల్లువిరుస్తుందనే భరోసాను కల్పించే ఏకైక నాయకుడు చంద్రబాబే అని బలమైన నమ్మకం ఏర్పడుతూ ఉందని అన్నారు. గత ముఖ్య మంత్రి జగన్ మాదిరిగా కాకుండా నేటి సీఎం పర్యటనలో ప్రతీ వ్యవహారం, చర్చలు ప్రస్ఫుటంగా, పారదర్శకంగా, బహిరంగంగా మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే వస్తున్నారని అన్నారు.



## పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మకు ఘన సన్మానం

భీమునిపట్నం, అక్టోబర్ 9, మనం న్యూస్: భీమిలి కళాసాహితి ఆధ్వర్యంలో శ్రీనివాసా ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ సన్మాన సభను మంగళవారం నిర్వహించారు. కళాసాహితి గౌరవ అధ్యక్షులు రేలంగి పెదబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన కళాసాహితి వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు అయిన పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మను భీమిలీ కళాసాహితీ సభ్యులు, భీమిలీ ప్రెస్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ మాట్లాడుతూ తాను ఎప్పుడూ సన్మానాలకు దూరంగా ఉంటానని, కాకపోతే కళాసాహితి సభ్యులు తనను ఒప్పించారని అన్నారు. భీమిలిలో జరిగిన అనేక సంఘటనలను కథా వస్తువుగా తీసుకుని, దాని మీద లోతుగా పరిశోధించి కథలు రాశానని, ఆ కథలు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందడం ఎంతో సంతృప్తి ఇచ్చిందని చెప్పారు. ఇక ముందు తనకు ఇష్టమైన రచనా వ్యాసంగాన్ని చేస్తూనే, కళాసాహితి ద్వారా స్థానిక కళాకారులను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. కళాసాహితి సభ్యుడు పోలిపిల్లి శ్రీనివాసరావు రచన, బోధనా రంగాలలో వర్మ చేసిన కృషిని వివరిస్తూ వ్రాసిన సన్మాన పత్రాన్ని బహూకరించారు. సమావేశంలో పాల్గొన్న అనేకమంది వక్తలు వర్మ తో తమకు గల అని అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాసాహితి సభ్యులు, భీమిలి ప్రెస్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మిత్రులు, ప్రముఖ వ్యాపారవేత్త విక్కి కుటుంబ సభ్యులు 11 లక్షల విలువైన వెండి నైవేద్య సామాగ్రి అమ్మవారికి బహుకరణ

### కార్యక్రమంలో పాల్గొన్న దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామ నారాయణరెడ్డి , దేవాదాయ కమిషనర్, ఈవో





విశాఖపట్నం అక్టోబర్ 9 మనం న్యూస్: శరన్నవరాత్రి దసరా ఉత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్, దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మిత్రులు, విశాఖ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త విక్కి కుటుంబ సభ్యులు 11 లక్షల విలువైన వెండి నైవేద్య సామాగ్రిని అమ్మవారికి అందజేశారు. ముందుగా వంశీకృష్ణ శ్రీనివాస్ మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మూలా నక్షత్రం వేల సరస్వతి అమ్మవారి రూపంలో కొలువు తీరిన దుర్గమ్మ వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వాక్కు బుద్ధి విజ్ఞానం కళలకు, అధిష్టాన దేవత గా సరస్వతి దేవి ఉందని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, అమ్మవారి కరుణ కటాక్షాలు అందరి పైన ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ యువనేత బాయిన సునీల్ శ్రీనివాస్, ఏఈఓ రాంబాబు గారు , భక్తులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ క్రికెట్ జట్టు అద్భుత ఘన విజయం



విశాఖపట్నం, అక్టోబర్- 09 మనం న్యూస్: విశాఖ నగరంలో గల కోర్టు మైదానంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో జీవీఎంసీ జట్టు అద్భుత విజయం సాధించిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి తెలిపారు. జింక్ మైదానంలో బుధవారం జరిగిన వీడిసిపి ఇన్స్టిట్యూషన్ ఫుల్ "సి" గ్రూప్ మ్యాచ్లో జీవీఎంసీ క్రికెట్ జట్టు పది వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించిందని ఆయన తెలిపారు. ముందుగా బ్యాటింగ్ చేసిన విపిటిఎస్సి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి 97 పరుగులు సాధించిందని, జీవీఎంసీ జట్టు క్రికెటర్ ప్రకాష్ రెండు వికెట్లు తీశారని, అనంతరం బ్యాటింగ్ చేసిన జీవీఎంసీ జట్టు 13.4 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 100 పరుగులు సాధించి అద్భుత విజయాన్ని పొందిందన్నారు. జీవీఎంసీ తరఫున బ్యాటింగ్ చేసిన ప్రశాంత్ 52, సునంద 40 పరుగులు చేసి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి జివిఎంసి క్రికెట్ జట్టు టీమ్ సభ్యులను, టీమ్ మేనేజర్ సన్యాసిరావు లను అభినందిస్తూ అలాగే జీవీఎంసీ కి మరిన్ని విజయాలు అందించే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు

## సదరం స్లాట్ బుకింగ్‌కు కూటమి ప్రభుత్వం అవకాశం

### మండలంలో అర్హులైన వికలాంగులు సద్వినియోపరచుకోవలి

ముంచంగిపుట్టు అక్టోబర్09(మనం న్యూస్): వికలాంగుల ధ్రువీకరణ పత్రం పొందేందుకు ఎదురుచూస్తున్న దివ్యాంగులకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది.మండలావాసులు గ్రామ సచివాలయంలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎవరైతే సదరం సర్టిఫికెట్ కోరకు వేచి చూస్తున్నారో అలాంటి వారికి ఇదొక మంచి అవకాశం అనే చెప్పవచ్చు. అక్టోబర్ నుండి డిసెంబర్ 2024 సంబంధించి సదరం సర్టిఫికెట్ (వికలాంగుల ధ్రువీకరణ పత్రము) కొరకు స్లాట్ బుకింగ్ ఓపెన్ అయ్యాయని గతంలో సదరం స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పుడు స్లాట్ అలాట్మెంట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు.

స్లాట్ తేదీ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ రూపంలో వస్తుంది లేదా మీ యొక్క స్లాట్ బుకింగ్ రసీదులో ఉన్న సదరం ఐడి ను కింద ఇవ్వబడిన లింక్ లో ఎంటర్ చేసి ప్రస్తుత సదరం స్టేటస్ ను తెలుసుకోవచ్చు. సదరం స్లాట్ ఎక్కువ కాలం అందుబాటులో ఉండవు కనుక అందుబాటులో ఉన్న సమయంలోనే అందరూ బుకింగ్ చేసుకోగలరని తెలిపారు. సదరం స్లాట్ బుక్ చేసుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డును అప్డేట్ చేసి ఉండాలి లేకపోతే రిజెక్ట్ అవుతుంది ఆధార్ అప్డేట్ అయిన వారు మాత్రమే అర్హులుగా అని ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది.

## పెద్ద తమ్మింగుల, మొంజాపుట్టు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ముంచంగిపుట్టు అక్టోబర్ 09(మనం న్యూస్) : మండలంలోని జర్జుల పంచాయితీ పెద్ద తమ్మింగుల, జోలపుట్టు పంచాయతీ మొంజాపుట్టు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు పాల్గొని, రైతులు అధిక దిగుబడులను పొందుటకు భూసార పరీక్షలు చేస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించవలసిన ఆవశ్యకత, మేలైన పశు సంపద,అభివృద్ధి పోషణ పద్ధతులు, కాఫీ మిరియాల తోటల పెంపకం వాటి లాభదాయకత గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ కోఆర్డినేటర్ ఆనంద్, కాఫీ లైజర్ వర్కర్లు రామ్మూర్తి, గణేశ్వరరావు, గ్రామ ఉద్యాన సహాయకులు మోహన్, సూర్య ప్రకాష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 11 వరకు మద్యం షాపుల దరఖాస్తుల గడువు

### అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్

విశాఖపట్నం అక్టోబర్ 9 మనం న్యూస్: విభిన్న వర్గాల నుండి అందిన వినతుల మేరకు మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమర్పణ గడువును అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. ఆన్ లైన్ తో సహా అన్ని విధానాలలో దరఖాస్తులకు అదే రోజు సాయంత్రం 7 గంటల వరకు అవకాశం ఉంటుందన్నారు. అక్టోబరు 12,13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీన ఆయా జిల్లాలలో కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపుల కోసం లాటరీ తీస్తారని వివరించారు. అదే రోజు కేటాయింపు ప్రక్రియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటు లోకి వస్తాయని నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.

## సరస్వతి దేవికి పుష్ప మాల అలంకరణ



తగరపువలస, అక్టోబర్ 9, మనం న్యూస్: సరస్వతి దేవి జన్మ నక్షత్రం అయిన మూలా నక్షత్రం పర్వదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీ శాలివాహన యువజన సేవా సంఘం సభ్యులు చే తాటితూరు జిల్లాపరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవికి పుష్ప మాల అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన యువజన సేవా సంఘం అధ్యక్షుడు తాటిపూడి రమణ, వైస్ ప్రెసిడెంట్ కొండలరావు, సెక్రటరీ రామకృష్ణ, కోశాధికారి త్రినాథ్ కుమ్మరి కుల సంఘ పెద్దలు ఊశెట్టి అప్పల రాము, వీరారపు కాళి, పొట్నూరు రమణ, శాలివాహన యూత్ కమిటీ, మహిళలు పాల్గొన్నారు.

## కార్మిక నేత ఎర్ర అప్పలస్వామి మృతికి సంతాపం



భీమునిపట్నం, అక్టోబర్ 9, మనం న్యూస్: సీనియర్ కార్మిక నాయకులు ఎర్ర అప్పలస్వామి (80) మృతికి చిట్టివలస కాంగ్రెస్ కార్మిక సంఘం సంతాపం తెలియచేసింది. చిట్టివలస జ్యూట్ మిల్లులో మగ్గాల డిపార్ట్మెంట్లో పనిచేస్తూ, కాంగ్రెస్ కార్మిక సంఘం లో ఉపాధ్యక్షుడిగా కార్మికులకు 1979లో ఎనలేని సేవలు అందించారని వారు అన్నారు. గ్రామంలో అంచులంచెలుగా ఎదుగుతూ గ్రామ పెద్దగా, అందరికీ మంచి సలహాలు అందిస్తూ, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని, అటువంటి వ్యక్తి అకాల మరణం చెందడం గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ కార్మిక సంఘానికి తీరని లోటుగా భావిస్తున్నామని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయాలని కోరుకుంటున్నట్లు సంఘం అధ్యక్షులు జెవి కైలాష్ రెడ్డి, నాయకులు గుండెల అప్పారావు, దల్లి అప్పల రెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, సిహెచ్ ఆదిరెడ్డి, కూర్మారావ్, రామారావు తదితరులు తెలియచేసారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



పెదబయలు సెప్టెంబర్ 09మనం న్యూస్ : అల్లూరి జిల్లా మారుమూల ప్రాంతాలలో విష జ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పోట్టిక సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: వర్షాలు తగ్గడంతో మారుమూల ప్రాంతాలలో విష జ్వరాలు గ్రామాల్లో పట్టిపీడిస్తుందని అధికారులు చొరవ తీసుకొని మారుమూల గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారన్నారు అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలో స్కానింగ్ మిషన్లు పని చేయకపోవడంతో, రోగులు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి జిల్లా ఆస్పత్రిలో కనిపిస్తుంది. జిల్లా ఆస్పత్రిలో స్కానింగ్ లేక ప్రైవేటు ఆశ్రయించాల్సిన పరిస్థితి. వస్తుందని వారన్నారు. అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలోనే మందులు కొరత ఎక్కువగా ఏర్పడుతుందని బయట మెడికల్ షాపుల్లో మందులు కొనాలంటే మూడింతల రేటు ఎక్కువ చెప్పి డబ్బులు అడ్డగోలుగా మెడికల్ షాపుల వారవారు వ్యవహరిస్తున్నారని, అందుకని జిల్లా ఆస్పత్రిలో జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కూడ రాధాకృష్ణ సింహాచలం, కే రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# జమాల్ ఖాన్ ట్రస్ట్ వరద బాధితుల వితరణ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి

### ఎమ్మెల్యే గైర్హాజరు



చింతూరు మనం న్యూస్ అక్టోబర్ 9: రంపచోడవరం నియోజకవర్గం చింతూరులో జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో వరద బాధితుల గృహ సామాగ్రి వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ బలాన్ని స్పష్టంగా చాటుకున్నారు. మంత్రి హాజరు అవుతాడని తెలిసినప్పటికీ, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఇతర కారణాల వల్ల కార్యక్రమానికి రాలేకపోవడం, చింతూరు మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, విలీన మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూడా ఈ కార్యక్రమంలో కనిపించకపోవడం అందరిలో ఆశ్చర్యాన్ని కలిగించింది. జమాల్ ఖాన్ కూటమి నియమాలను అనుసరించి బిజెపి చింతూరు మండలాధ్యక్షుడు డి వి ఎస్ రమణారెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి సెక్రటరీ పాయం వెంకయ్య ను కూడా తాను స్వయంగా ఫోన్ చేసి పిలిచిన రాలేదని గుసగుసలు వినిపిస్తున్నాయి

ఈ పరిణామాల మీద విలీన మండలాల్లో తెలుగు తమ్ముళ్ల మధ్య గందరగోళం నెలకొన్నదనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ, పార్టీ నేతల మధ్య సఖ్యత లోపించిందని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి రాబోయే రోజుల్లో పంచాయతీ ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళతారు అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. జమాల్ ఖాన్ సాధించిన ప్రజాదరణతో తన అనుచరులు ఆనందంగా ఉన్న జమాల్ వ్యతిరేక వర్గానికి చెందిన కొందరు పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలక పాత్ర పోషించడం, అలాగే చింతూరులో మంత్రితో కలిసి జమాల్ ఖాన్ నిర్వహించిన కార్యక్రమం ద్వారా తన ప్రభావాన్ని మరింతగా పెంచుకున్నాడు.

ఇకపోతే, చింతూరుకు మంత్రి స్వయంగా వచ్చి జమాల్ ఖాన్ ఆకాశానికి ఎత్తినట్టు చేసిన ప్రసంగాలు, అగ్నికి ఆద్యం పోసినట్టు తెలుగుదేశం పార్టీ రంపచోడవరం అబ్జర్వర్ చల్లబోయిన శ్రీనివాస్ జమాల్ ఖాన్ పార్టీలోకి తీసుకున్న అంశాల గురించి ప్రస్తావిస్తూ తనను ఒప్పించడానికి నాకు పది రోజులు సమయం పట్టిందని చెప్పటంతో వారికి పార్టీలో ప్రభావం పెరిగిందని పెద్ద నాయకుడిగా ఎదిగాడన్న సంకేతాలు అందించింది.

ఈ పరిణామాల నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఈ విషయాన్ని ఎలా తీసుకుంటుందో అన్నది రాబోయే రోజుల్లో ఈ పరిణామాలు పార్టీకి ఎలా ప్రభావం చూపిస్తాయో అన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది. ఇకనైనా వర్గ పోరుమాని తెలుగు తమ్ముళ్లు ఒకతాటిపై వచ్చి అందరిని కలుపుకొని పోతే రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలనైనా ఎదుర్కొనే సత్తా తెలుగుదేశం పార్టీకి ఉంటుందని తెలుగుదేశం ప్రధానమైన నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఏవిధంగా ఉంటుందని వేచి చూడాలి

## కలెక్టర్ ను కలిసిన ఎంపి కలిశెట్టి ఉత్సవాల నిర్వహణపై చర్చ



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో విజయనగరం, అక్టోబర్ 09 మనం న్యూస్ :జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో కలిశారు. విజయనగర ఉత్సవాలపై ఎంపి అప్పలనాయుడు ప్రజలనుంచి అభిప్రాయ సేకరణ కోసం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని అంతకుముందే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలను జిల్లా కలెక్టర్ కు ఎంపి వివరించారు. ఉత్సవాలు, అమ్మవారి పండుగ సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎంపి కోరారు. ఎంపి చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## కాఫీ రైతులకు అవగాహన కార్యక్రమం



ముంచంగిపుట్టు అక్టోబర్ 09(మనం న్యూస్): మండలంలో గల కడుతుల, అల్లంగిపడ గ్రామాలలో ఐటిడిఏ ద్వార కాఫీ డిపార్ట్మెంట్, జిసిసి సంయుక్తంగా కాఫీ మార్కెటింగ్ పై రైతులకి బుధవారం అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ కే శ్రీరాములు మాట్లాడుతూ.. రైతులు పండించిన కాఫీ పంట దళారులకి తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, రైతులు బాగా పండిన కాఫీ పళ్ళని మాత్రమే సేకరించాలని, కాయలని కోయరాదని చెప్పడం అన్నారు. సరిగా పక్వానికి రాకుండా ఉన్న కాయలని కోసి అమ్మటం ద్వారా రైతులు ధర కోల్పోయి నష్టపోతారని, కాఫీ రైతులు బాగా పండిన పళ్ళను మాత్రమే సేకరిస్తే ఐటిడిఏ కాఫీ డిపార్ట్మెంట్ కు విక్రయించాలన్నారు. బేబీ పల్పర్ లో ఆడిన పార్చ్ మెంట్ కాఫీ చేసిన యెడల పది రోజులు డ్రయింగ్ యార్డ్ లలో ఆరవేసి జీసీసీలో విక్రయించాలని, ఇలా చేయటం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎఫ్ సి కొండలరావు, జిసిసి సేల్స్ మెన్స్, లైజన్ వర్కర్స్ పాల్గొన్నారు.